**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 17.08.2026** **సమయం: 19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

**1.** పాకిస్థాన్ ISI ఆధ్వర్యంలో పని చేస్తున్న షాజాద్ భట్టి నెట్‌వర్క్ ఉగ్రవాద సంస్థను స్వాతంత్ర్య దినోత్సవం ముందు నిర్వీర్యం చేసి , దేశహయాంలో ఉగ్రవాద దాడులను నివారించామని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా చెప్పారు.

**2.** పెన్షన్‌లకు సంబంధించిన ప్రక్రియలను ప్రభుత్వం సులభతరం చేసిందని కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.

3. పరీక్షల నిర్వహణకి సంబంధించిన భద్రతా మౌలిక సదుపాయాలను యుద్ధ ప్రాతిపదికన మెరుగుపరచాలని కేంద్ర విద్యా మంత్రి ప్రహ్లాద జోషి NTA అధికారులను ఆదేశించారు.

4. శ్రీలంకతో మొదటి క్రికెట్ టెస్ట్ లో భారత్ ఈవేళ మూడో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 178 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.

---

**SHAH-TERROR NETWORK:** స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు ISI మద్దతు గల షాహజాద్ భట్టీ ఉగ్రవాద నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. 200 మందికి పైగా కార్యకర్తలను అరెస్టు చేయడం ద్వారా విధ్వంసక దాడి కుట్రలను ప్రభుత్వం భగ్నం చేసిందని ఆయన పేర్కొన్నారు. 14 రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో భద్రతా బలగాలు సమన్వయ ఆపరేషన్‌లు నిర్వహించి ఈ నెట్‌వర్క్‌ను ఛిన్నభిన్నం చేశాయని, ఇది

ఉగ్రవాదంపై భారతదేశం యొక్క జీరో-టాలరెన్స్ విధానానికి అద్భుతమైన ఉదాహరణ నిలిచిందని సోషల్ మీడియాలో చెప్పారు. ISI నిధులతో నడిచే ఈ ఉగ్రవాద బృందం నుండి IEDలు, పాకిస్తాన్ ఆర్డెన్స్ ఫ్యాక్టరీ గుర్తులు గల గ్రెనేడ్లు, పిస్టల్స్, తూటాలు, నిఘా కోసం ఉపయోగించిన CCTV కెమెరాలు వంటి భారీ వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన నొక్కిచెప్పారు. ఈ నెట్‌వర్క్ కు అనేక ఉగ్రవాద కార్యకలాపాలలో ప్రమేయం కలిగి ఉందని షా చెప్పారు. షాహజాద్ భట్టీ నెట్‌వర్క్ పాకిస్తాన్ కేంద్రంగా, ISI మద్దతుతో నడుస్తున్న ఒక ఉగ్రవాద సిండికేట్ అనీ, ఇది దేశంలో గ్రెనేడ్, IED, పెట్రోల్ బాంబు దాడి ఘటనలు టార్గెట్ హత్యలతో సంబంధం కలిగి ఉందని హోం మంత్రిత్వ శాఖ తెలియచేసింది.

NSD

**EVE JITENDRA - ANUBHAV AWARD:** జాతీయ అనుభవ్ అవార్డులు-2026ను 15 మంది ఎంపిక చేసిన అవార్డు గ్రహీతలకు పెన్షన్ ప్రజా ఫిర్యాదుల శాఖ సహాయ మంత్రి, డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు న్యూఢిల్లీలో ప్రదానం చేశారు. దేశ నిర్మాణానికి తోడ్పడిన ఈ అవార్డు గ్రహీతలు పాస్‌పోర్ట్ సేవా కేంద్రం, పాత నిబంధనలను రద్దు చేసి కొత్త నిబంధనలను రూపొందించడం, పరిపాలన అకౌంటింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవడం వంటి వివిధ ప్రభుత్వ ప్రాజెక్టులలో భాగస్వాములుగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 12 పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్‌ల నుండి పదవీ విరమణ పొందుతున్న లేదా పొందిన ఉద్యోగులు ప్రభుత్వంలో పనిచేసిన తమ అనుభవాలను పంచుకోవడానికి అనుభవ్ ఒక వేదికను అందిస్తుంది. ఈ కార్యక్రమంలో 'పెన్షన్ మిత్ర' హ్యాండ్‌బుక్ దేశవ్యాప్త డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్-5 మార్గదర్శకాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సింగ్ మాట్లాడుతూ, మారుతున్న పరిపాలనా సామాజిక అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం పెన్షన్ విధానాలను సులభతరం చేస్తూనే ఉందని తెలిపారు. పెన్షన్ దరఖాస్తు ఫారాల నుండి అనవసరమైన నిబంధనలను తొలగించి, క్లిష్టమైన విధానాలను మరింత సులభమైన పద్ధతులతో భర్తీ చేశామని ఆయన పేర్కొన్నారు. ఇటీవలి సంస్కరణలను

ప్రస్తావిస్తూ, అర్హులైన కుమార్తెలు కుటుంబ సభ్యులకు సంబంధించిన నిబంధనలతో సహా సమకాలీన సామాజిక వాస్తవాలకు మెరుగ్గా స్పందించేందుకు కుటుంబ పెన్షన్ నిబంధనలను కూడా బలోపేతం చేశామని మంత్రి తెలిపారు.

NSD

**RAJNATH- IDES OFFICER:** రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ రోజు న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిఫెన్స్ ఎస్టేట్స్ మేనేజ్‌మెంట్‌లో శిక్షణ పొందుతున్న 2025 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్స్ సర్వీస్ ఆఫీసర్ ట్రైనీలను కలుసుకున్నారు. ఈ సమావేశంలో, పౌరుల మారుతున్న ఆకాంక్షలను నెరవేర్చడంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్రను సింగ్ చెప్పారు. సివిల్ సర్వెంట్లు అత్యున్నత సేవా భావంతో, ప్రజలకు అనుకూలమైన రీతిలో సేవలు అందిస్తూ ప్రధాన పాత్ర పోషించాలని ఆయన అన్నారు. అధికారులు క్రమం తప్పకుండా ప్రజలను కలవాలని, వారి ఆందోళనలను అర్థం చేసుకోవడానికి భరోసా కల్పించడానికి వారి సమస్యలను వినాలని మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా రక్షణ భూముల నిర్వహణ కంటోన్మెంట్ బోర్డుల మున్సిపల్ పరిపాలనలో డిఫెన్స్ ఎస్టేట్స్ డిపార్ట్‌మెంట్ పాత్రను కూడా మంత్రి ప్రశంసించారు.

NSD

**JOSHI- NTA MEETING:** విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఈ రోజు న్యూఢిల్లీలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ( NTA) డైరెక్టర్ జనరల్ ఇతర సీనియర్ అధికారులతో ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో, నిర్ణయించిన పరీక్షా నిబంధనలను కచ్చితంగా పాటించేలా చూడాలని మంత్రి ఆదేశించారు. పరీక్షల నిర్వహనకి సంబంధించిన భద్రత వ్యవస్థలో పూర్తి మార్పులు తీసుకురావాలని, ప్రత్యేక గదులు, ఇంటర్నెట్ కనెక్షన్ లేని సిస్టమ్‌లు ( ఎయిర్-గ్యాప్డ్ సిస్టమ్స్), పరికరాల డిపాజిట్ నిబంధనలను అత్యవసర ప్రాతిపదికన అమలు చేయాలని ఆయన ఆదేశించారు. అన్ని పరీక్షా

ప్రక్రియలపై సమగ్ర ఆడిట్ నిర్వహించి, దిద్దుబాటు చర్యలపై నివేదిక సమర్పించాలని ఏజెన్సీని మరింతగా ఆదేశించారు. ఈ సమావేశంలో, ఇటీవలి సమస్యల నేపథ్యంలో, ముఖ్యంగా మొత్తం వ్యవస్థను సంస్కరించడంలో NTA తీసుకున్న చర్యల గురించి అధికారులు మంత్రికి వివరించారు. NTA నుండి 50 మందికి పైగా సిబ్బందిని తొలగించినట్లు వారు మంత్రికి తెలిపారు. పది కొత్త ప్రొఫెషనల్ లీడర్‌షిప్ పోస్టులకు ప్రకటన జారీ చేసి వారిని విధుల్లోకి తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సైబర్ సెక్యూరిటీ, సైకోమెట్రిక్స్, ప్రశ్నపత్రాల రూపకల్పన ఇతర ప్రత్యేక రంగాల కోసం ప్రైవేట్ రంగం నుండి డొమైన్ నిపుణులను తీసుకువస్తున్నట్లు తెలిపారు.

NSD

**SHIVRAJ - SAPT DHARA:** కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్న 'శక్తి సప్త ధార' వ్యవసాయ గ్రామీణ భారతదేశానికి ఒక ముఖ్యమైన దిశను నిర్దేశిస్తుందని తెలిపారు. ప్రజల కేంద్రబిందువుగా కార్యక్రమాలు, పారదర్శక పర్యవేక్షణ సమర్థవంతమైన అమలు ద్వారా ఈ దృక్పథాన్ని ఆచరణలోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన చెప్పారు. తన ప్రసంగంలో ప్రధానమంత్రి శక్తి యొక్క సప్త ధారను వివరించారు. ఇందులో వ్యవసాయం ఆహార ఉత్పత్తిని బలోపేతం చేయడం, ఆహార పరిశ్రమలను ప్రోత్సహించడం ప్రపంచ మార్కెట్లకు ప్రాప్యతను విస్తరించడం వంటి ముఖ్యమైన ప్రాధాన్యతలు ఉన్నాయి. ప్రపంచ సంక్షోభాలు అనిశ్చితుల మధ్య రైతులకు రాయితీ ధరలకు ఎరువులు అందించే ప్రభుత్వ నిబద్ధతను కూడా ప్రధాని పునరుద్ఘాటించారు. న్యూఢిల్లీలోని పూసా క్యాంపస్‌లో రేపు శివరాజ్ సింగ్ చౌహాన్ 'శక్తి యొక్క సప్త ధార' ప్రతిజ్ఞకు నాయకత్వం వహిస్తారని వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**BJP - OFFICE BEARERS:** భారతీయ జనతా పార్టీ (BJP) జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఈ రోజు పార్టీ కొత్త జాతీయ  కార్యవర్గ బృందాన్ని ప్రకటించారు. వసుంధర రాజే సింధియా, తీరత్ సింగ్ రావత్, రామ్ మాధవ్, బైజయంత్ జయ్ పాండా, సర్దార్ మన్‌ప్రీత్ సింగ్ బాదల్ రేఖా వర్మలతో సహా 13 మందిని జాతీయ ఉపాధ్యక్షులుగా నబీన్ నియమించారు. కేంద్ర మంత్రి, బీజేపీ నేత పీయూష్ గోయల్ పార్టీ జాతీయ కోశాధికారిగా నియమితులయ్యారు. బి.ఎల్. సంతోష్ జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. వినోద్ తావ్డే, సునీల్ బన్సల్, స్మృతి ఇరానీ బిప్లబ్ కుమార్ దేబ్‌తో సహా ఎనిమిది మంది పార్టీ నేతలను జాతీయ ప్రధాన కార్యదర్శులుగా నబీన్ నియమించారు. డాక్టర్ హేమంత్ జోషిని యువ మోర్చా అధ్యక్షుడిగా, రూప కుమారి చౌదరిని మహిళా మోర్చా అధ్యక్షురాలిగా  బన్సీలాల్ గుర్జర్‌ను కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా పార్టీ వివిధ మోర్చాల కొత్త అధిపతులను కూడా ప్రకటించింది. సీనియర్ బీజేపీ నేత, నరేంద్ర మోదీ పార్టీ నూతనంగా నియమితులైన జాతీయ కార్యవర్గ సభ్యులకు వివిధ బాధ్యతలు స్వీకరించిన వారికి అభినందనలు తెలిపారు. పార్టీని బలోపేతం చేయడంలో ప్రజాసేవపై దృష్టి పెట్టడంలో వీరు తమ ఉత్తమ సేవలను అందిస్తారనే నమ్మకాన్ని ప్రధానమంత్రి వ్యక్తం చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పార్టీ జాతీయ బృందానికి నూతనంగా నియమితులైన కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

NSD

**REV. TEST CRICKET-IND VS SL:** గాలేలో జరుగుతున్న తొలి టెస్ట్ మూడో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంకను 284 పరుగులకే కట్టడి చేసి, 178 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. భారత్ తరఫున మానవ్ సుతార్ నాలుగు వికెట్లతో అగ్రస్థానంలో నిలవగా, రవీంద్ర జడేజా మూడు వికెట్లు పడగొట్టారు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో 350 వికెట్లు 4,000 పరుగుల మైలురాయిని చేరుకున్న నాల్గో ఆటగాడిగా జడేజా నిలిచాడు. అంతకుముందు భారత్, తొలి ఇన్నింగ్స్‌లో 462 పరుగులకు ఆలౌట్ అయింది.

భారత్ తరఫున దేవదత్ పడిక్కల్ 167 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, కేఎల్ రాహుల్ 82 పరుగులు, ధ్రువ్ జురెల్ 51 పరుగులు చేశారు. ఈ సిరీస్‌లో రెండో చివరి టెస్ట్ ఈ నెల 23 నుంచి కొలంబోలో జరగనుంది.

NSD

**FUR. REV. BWF BADMINTON - EVE MATCHES: బాడ్మింటన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో భాగంగా న్యూఢిల్లీలో జరుగుతున్న మహిళల సింగిల్స్ ఈవెంట్‌లో భారత్ టాప్ షట్లర్ పి.వి. సింధు రెండో రౌండ్‌లోకి దూసుకెళ్లారు. మాజీ ప్రపంచ ఛాంపియన్ అయిన సింధు ఐర్లాండ్‌కు చెందిన సోఫియా నోబుల్‌పై 21-7, 21-11 తేడాతో ఘన విజయం సాధించారు. మహిళల డబుల్స్ విభాగంలో భారతదేశానికి చెందిన త్రిసా జాలీ గాయత్రి గోపీచంద్ జోడీ కూడా రెండో రౌండ్‌కు అర్హత సాధించింది.**

బీహార్‌లోని లఖిసరాయ్ జిల్లాలో ఉన్న అశోక్ ధామ్ ఆలయం వెలుపల భక్తుల మధ్య జరిగిన తొక్కిసలాటలో ఏడుగురు మహిళలు మృతి చెందారు. ఈ ప్రమాదంలో పది మందికి పైగా భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. జలాభిషేకం కోసం అశోక్ ధామ్ ఆలయానికి భారీగా చేరుకున్న భక్తుల మధ్య తొక్కిసలాట చోటుచేసుకుంది.

NSD

**SHAH-TERROR NETWORK:** Union Home Minister Amit Shah today highlighted that the government under the leadership of Prime Minister Narendra Modi destroyed the ISI-backed terror group Shahzad Bhatti Network ahead of Independence Day. He informed that the government also thwarted its plans for subversive attacks by arresting more than 200 operatives. In a social media post, he said that security forces ripped apart the network by launching coordinated operations across different locations in 14 states, upholding a brilliant example of India's zero-tolerance towards terrorism. He underlined that Substantial recoveries, including IEDs, grenades bearing Pakistan Ordnance Factory markings, pistols, live cartridges, and CCTV cameras used for espionage, were made from the

ISI-funded group. Mr Shah added that the network was involved in several terrorist activities. According to the Home Ministry, Shahzad Bhatti Network, a Pakistan-based, ISI-backed terror syndicate linked to grenade, IED and petrol bomb attacks and targeted killings across India. The network has also been paying local conduits to recce police, defence and religious sites, and to install CCTV cameras for espionage.

**EVE JITENDRA - ANUBHAV AWARD:** Minister of State for Personnel, Public Grievances and Pensions, Dr Jitendra Singh today confered the National Anubhav Awards, 2026 to 15 selected awardees in New Delhi. The awardess have contributed to the Nation-building and have been part of various government projects like, Passport Seva Kendra, repealing of old rules and formulation of new rules, Technological adaptation in the administration and accounting. The Anubhav platform provides a forum for retiring or retired employees of Central Government employees, 12 Public Sector Banks and Central Public Sector Enterprises to share their experiences of working in the Government. During the event, the Handbook on Pension Mitra, and Guidelines for the Nation-wide Digital Life Certificate Campaign - 5 were released. **Speaking on the occasion, Dr. Singh said that the Government has continued to simplify pension procedures in response to evolving administrative and social requirements. He said, unnecessary provisions have been removed from pension forms and cumbersome procedures have been replaced with simpler processes.** (**Byte - Jitendra Singh)**

**RAJNATH- IDES OFFICER:** Defence Minister Rajnath Singh today met the Officer Trainees of the Indian Defence Estates Service of 2025 Batch, who are undergoing training at the National Institute of Defence Estates Management in New Delhi. During the meeting, Mr Singh emphasised the role of public servants in meeting the evolving aspirations of the citizens. He said civil servants must play a major role with utmost Seva Bhav, delivering the services in a people-friendly manner. The Minister added that the officers should meet people regularly and listen to their grievances to understand their concerns and instill a sense of assurance..

**JOSHI- NTA MEETING:** Education Minister Pralhad Joshi today held a meeting with the Secretary, Department of Higher Education, DG of National Testing Agency (NTA) and other senior officials in New Delhi. During the meeting, The Minister directed that strict compliance be ensured of the established exam protocols. He also directed that a

complete overhaul of Confidential Operations architecture, secluded rooms, air-gapped systems, device-deposit protocols be implemented on war footing. The agency has been further directed to conduct a thorough audit of all exam processes and submit a report on corrective action taken. During the meeting, he was apprised by officials on the steps taken by NTA in the wake of recent issues, particularly with reference to reforming the overall system. They informed the minister that more than 50 staff have been removed from NTA. Ten new professional leadership positions have been advertised and are being boarded. Domain specialists are being brought in from the private sector for cyber-security, psychometrics, question-paper design and other specialised areas.

**SHIVRAJ - SAPT DHARA:** Union Agriculture and Farmers' Welfare Minister Shivraj Singh Chouhan has said that the Sapt Dhara of Shakti outlined by Prime Minister Narendra Modi during Independence Day, provides an important direction for agriculture and rural India. He said the government will work to turn this vision into action through people-centric programs, transparent monitoring and effective implementation. In his address, Mr Modi had outlined the Sapt Dhara of Shakti, which includes strengthening agriculture and food production, promoting food processing and expanding access to global markets as important priorities. The Prime Minister also reiterated the government's commitment to providing fertilisers to farmers at subsidised prices amid global crises and uncertainties.

**BJP - OFFICE BEARERS:** BJP National President Nitin Nabin today announced the new team of National Office Bearers of the party. Mr Nabin has appointed 13 National Vice Presidents, including Vasundhara Raje Scindia, Tirath Singh Rawat, Ram Madhav, Baijayant Jay Panda, Sardar Manpreet Singh Badal and Rekha Verma. Union Minister and BJP leader Piyush Goyal has been appointed as national treasurer of the party. B L Santhosh has been appointed as organisational National General Secretary. Mr Nabin has also appointed eight party leaders as National General Secretary including Vinod Tawde, Sunil Bansal, Smriti Irani and Biplab Kumar Deb. The party also named new heads of its various morchas, including Dr Hemang Joshi as Yuva Morcha president, Roop Kumari Choudhary as Mahila Morcha president and Bansilal Gurjar as Kishan Morcha President. Senior BJP leader and Prime Minister Narendra Modi BJP

National President Nitin Nabin congratulated all the newly appointed office bearers of the Party's national team.

**REV. TEST CRICKET-IND VS SL: In Men's Cricket, Indian bowlers restricted Hosts Sri Lanka at 284 in their first innings, taking a lead of 178 runs at Stumps on Day 3 of the first Test in Galle. Manav Suthar led the wickets column for India with four scalps, while Ravindra Jadeja picked up three. Jadeja became only the fourth player in Test cricket history to reach the milestone of 350 wickets and 4,000 runs. He is also the first Indian left arm bowler to achieve the haul. For Hosts, Sonal Dinusha scored his maiden Test century, while Niroshan Dickwella made 80. Earlier in the day, India were bowled out for 462 in their first innings after adding just two runs in their yesterday's score of 460 for nine. Devdutt Padikkal was India's top scorer with 167, while KL Rahul made 82 and Dhruv Jurel contributed 51. The second and final Test of the series will be played in Colombo from 23rd of this month. FUR. REV. BWF BADMINTON - EVE MATCHES: India's ace shuttler P V Sindhu has advanced to the second round of the women's singles event at the BWF World Championships in New Delhi. The former world champion dominated Ireland's Sophia Noble, winning 21-7, 21-11. Meanwhile, in the women's doubles, India's Treesa Jolly and Gayatri Gopichand have also progressed to the second round.**